**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 05.06.2026** **సమయం: 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూరత్‌లో ఈ రోజు రహదారులు, విద్యుత్, పారిశ్రామిక రంగాలకు సంబంధించిన18 వేల 800 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు.
2. పర్యావరణ సవాళ్లను ఎదుర్కోవడానికి సమిష్టి చర్యలు, ప్రజల భాగస్వామ్యం అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 23వ తేదీన జరిగే రెండవ పౌర పురస్కార ప్రదానోత్సవంలో 2026 సంవత్సరానికి గాను 65 మంది ప్రముఖులకు పద్మ పురస్కారాలను ప్రదానం చేయనున్నారు.
4. నైరుతి రుతుపవనాలు గోవా, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించాయి అని భారత వాతావరణ శాఖ తెలిపింది.

..............................................................................

**REV. PM-SURAT VISIT**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూరత్‌లో ఈ రోజు రహదారులు, విద్యుత్, పారిశ్రామిక రంగాలకు సంబంధించిన 18 వేల 800 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, మోదీ ఈ కార్యక్రమాలు వృద్ధిని వేగవంతం చేయడంతో పాటు ప్రజల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరుస్తాయని అన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, దేశంలోని అత్యంత శుభ్రమైన నగరాల్లో ఒకటైన సూరత్‌లో ఉండటం తనకు సంతోషంగా ఉందని ప్రధాన మంత్రి తెలిపారు. ప్రపంచం క్రమంగా పచ్చదనంతో కూడిన భవిష్యత్తు వైపు సాగుతోందని, ఈ మార్పులో భారత్ కూడా చురుకుగా భాగస్వామి అవుతోందని ఆయన అన్నారు.

**బైట్ .....**

ఈ సాయంత్రం, మోదీ దామన్ లో సుమారు 2వేల 970 కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ఈ ప్రాజెక్టుల్లో ప్రధానంగా ఆరోగ్య రంగం, విమానయాన మౌలిక సదుపాయాలకు సంబంధించినవి ఉన్నాయి.

......NSD

**PM- ARTICLE**

పర్యావరణ సవాళ్లను ఎదుర్కోవడానికి సమిష్టి చర్యలు, ప్రజల భాగస్వామ్యం అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ పర్యావరణ సవాళ్ళను ఎదుర్కోనే పరిష్కారాలు స్థిరమైనవి, వ్యయపరంగా సమర్థవంతమైనవి, దీర్ఘకాలిక పర్యావరణ ప్రయోజనాలను అందించగలవని సామాజిక మాధ్యమంలో చేసిన ఒక పోస్టులో పేర్కొన్నారు.

......NSD

**VP - ENVIRONMENT**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ ఈరోజు ఆయన అధికార నివాసంలో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం కింద ఒక మొక్కను నాటారు.

......NSD

**REV.MURUGAN-PLANTATION**

కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ ప్రసార్ భారతి ముఖ్య కార్యనిర్వాహక అధికారి గౌరవ్ ద్వివేది ఈరోజు న్యూఢిల్లీలోని ఆకాశవాణి ప్రాంగణంలో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం కింద మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా  మాట్లాడుతూ డాక్టర్ మురుగన్.... పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. నీటిని సంరక్షించడం, చెట్లు నాటడం, వాటిని కాపాడడం, పరిరక్షించడం అత్యంత అవసరమని ఆయన పునరుద్ఘటించారు.

**[S/B- DR L MURUGAN IN GNR MAIL]**

......NSD

## GOYAL - AUTOMOBILE SECTOR

భారతదేశంలో వాహనాల మార్కెట్ మే నెలలో సుమారు 4.4 లక్షల యూనిట్ల అమ్మకాలను నమోదు చేసి, గత ఏడాదితో పోలిస్తే 23 శాతం వృద్ధిని సాధించింది. ఆటోమొబైల్ రంగం పనితీరును ప్రస్తావిస్తూ, వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ - ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు ఉన్నప్పటికీ, ఈ విశేష వృద్ధి వినియోగదారుల డిమాండ్‌ను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. భారత్‌లో తయారైన వాహనాలకు పెరుగుతున్న డిమాండ్, దేశంలోని తయారీ రంగం అభివృద్ధి చెందుతుంది అనడానికి నిదర్శనమని అన్నారు.
వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా దేశం సాగిస్తున్న ప్రయాణాన్ని ఆవిష్కరణలు, పారిశ్రామిక స్ఫూర్తి 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలు ముందుకు నడిపిస్తున్నాయని గోయల్ తెలిపారు.

......NSD

## PADMA AWARDS

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 23వ తేదీన జరిగే రెండవ పౌర పురస్కార ప్రదానోత్సవంలో 2026 సంవత్సరానికి గాను 65 మంది ప్రముఖులకు పద్మ పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. గత నెలలో, రాష్ట్రపతి భవన్‌లో జరిగిన మొదటి పౌర పురస్కార ప్రదానోత్సవంలో రాష్ట్రపతి 66 మంది ప్రముఖులకు పద్మ పురస్కారాలను అందజేశారు. ఈ సంవత్సరం, రాష్ట్రపతి ఐదు పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలతో సహా మొత్తం 131 పద్మ పురస్కారాల ప్రదానానికి ఆమోదం తెలిపారు.

......NSD

## REV. RBI-MONETARY POLICY:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వరుసగా రెండవ ద్రవ్య విధాన సమీక్షలోనూ కీలక వడ్డీ రేట్లను మార్చకుండా యథాతథంగా ఉంచింది. ఈరోజు ద్వైమాసిక ద్రవ్య విధానాన్ని ప్రకటిస్తూ, ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ద్రవ్య విధాన కమిటీ ఏకగ్రీవంగా రెపో రేటును 5.25 శాతంగా కొనసాగించాలని నిర్ణయించిందని, అదే సమయంలో తటస్థ విధాన వైఖరిని అవలంబిస్తోందని తెలియజేశారు.

**బైట్ ... సంజయ్ మల్హోత్ర, ఆర్బీఐ గవర్నర్**

స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటు 5 శాతంగా ఉండగా, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు బ్యాంక్ రేటు 5.5 శాతంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆర్‌బీఐ జీడీపీ వృద్ధి అంచనాను అంతకుముందు అంచనా వేసిన 6.9 శాతం నుండి 6.6 శాతానికి తగ్గించింది. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రపంచ సరఫరా గొలుసు అంతరాయాలు, అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లలో అస్థిరత వాతావరణ సంబంధిత ఆటంకాలను వృద్ధికి ఉన్న ప్రధాన ప్రతికూల అంశాలుగా గవర్నర్ పేర్కొన్నారు. కేంద్ర బ్యాంక్ తన ద్రవ్యోల్బణ అంచనాను కూడా 4.6 శాతం నుండి 5.1 శాతానికి పెంచింది. ద్రవ్యోల్బణం నిర్దేశిత పరిమితిలోనే ఉంటుందని అంచనా వేసినప్పటికీ, పెరుగుతున్న ఇంధన ధరలు అధిక ఉత్పత్తి ఖర్చులు రాబోయే నెలల్లో ధరలపై మరింత ఒత్తిడిని పెంచే అవకాశం ఉందని రిజర్వ్ బ్యాంక్ తెలియజేస్తోంది. విదేశీ మూలధనాన్ని ఆకర్షించడానికి, ఆర్‌బీఐ 15, 30 40 సంవత్సరాల కాలపరిమితితో ప్రభుత్వ సెక్యూరిటీలను జారీ చేయనున్నట్లు ప్రకటించింది. అలాగే ఈక్విటీ మార్కెట్లలో ప్రవాస భారతీయులు, ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా ఇతర అర్హత కలిగిన విదేశీ పెట్టుబడిదారులకు ఆర్‌బీఐ పెట్టుబడి అవకాశాలను మరింత మెరుగుపరిచింది.

.......NSD

## MONSOON

నైరుతి రుతుపవనాలు గోవా, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు మరింతగా విస్తరించాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, నైరుతి

బంగాళాఖాతంలోని మిగిలిన ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు మరింతగా విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

.......NSD

**PM - YOGASANA CHAMPIONSHIP**:

వరల్డ్ యోగాసన ఛాంపియన్‌షిప్'లో పాల్గొంటున్న క్రీడాకారులు తమ స్వదేశాలకు తిరిగి వెళ్ళినప్పుడు, ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన 'యోగా 365' ప్రచారానికి ప్రపంచ రాయబారులుగా మారాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవంలో మోదీ మాట్లాడుతూ... ఏడాది పొడవునా ప్రజలు యోగాతో ముడిపడి ఉండేలా ప్రోత్సహించడానికి సమాజాలలో ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ 'యోగా 365' ప్రచారాన్ని ప్రారంభించిందని చెప్పారు.

అహ్మదాబాద్ వేదికగా మొదటి వరల్డ్ యోగాసన ఛాంపియన్‌షిప్ జరుగుతున్న తరుణంలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ఈ పోటీల్లో 60కి పైగా దేశాల నుండి 400 కంటే ఎక్కువ మంది పోటీదారులు పాల్గొంటున్నారు. జూన్ 4 నుండి 8 వరకు జరుగుతున్న ఈ ఈవెంట్, యోగాసనాలను ఒక క్రమబద్ధమైన అంతర్జాతీయ క్రీడగా అభివృద్ధి చేయడానికి ఒక మైలురాయి లాంటి ప్రయత్నంగా పరిగణించబడుతోంది.

.......NSD

**PARAS EP-I 05.06.2026**

**REV. PM-SURAT VISIT**

**Prime Minister Narendra Modi today launched multiple development projects worth over eighteen thousand eight hundred crore rupees spanning the road, power, and industrial sectors in Surat. Addressing a public gathering on this occasion,**

**Mr. Modi said, these initiatives will drive growth and improve 'Ease of Living' for the people. The Prime Minister expressed happiness that on the occasion of Environment Day, he is in Surat, which is one of the cleanest cities in the country. He said, the world is gradually progressing towards a greener future, and India is actively contributing to this transition. The Prime Minister highlighted that among the Indian states, Gujarat took pioneering steps many years ago. At the beginning of this century, Gujarat established a dedicated government department for renewable energy. Mr. Modi said, India's first solar park was developed in Charanka village of Patan district in Gujarat, transforming the site into a landmark destination for the nation's renewable energy movement.**

After reaching Surat this afternoon, the Prime Minister first visited Hazira, and reviewed ongoing industrial and infrastructure operations. Later, in the evening, Mr. Modi is scheduled to visit Daman to inaugurate and lay the foundation stone for various projects worth around 2,970 Crore rupees. These projects include major healthcare and aviation infrastructure. Mr. Modi will also lay foundation stone for crucial maritime projects for the Union Territory of Lakshadweep.

**<><>TV/CB/1735 HRS**

**TAPAN DP-I 05-06-2026**

**PM- ARTICLE**

Prime Minister Narendra Modi today shared an article highlighting Union Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav's call for collective action and public participation to address environmental

challenges on World Environment Day. In a social media post, the Prime Minister said that Mr Yadav advocated for addressing these challenges through nature-based solutions that are sustainable, cost-effective, and capable of delivering long-term ecological benefits. Mr Modi observed that the Union Minister emphasized that a greener Delhi will be a symbol of India's commitment to balancing development with environmental responsibility.

**<><> Anand 1356**

**TAPAN DP-I 05.06.2026**

**VP - ENVIRONMENT**

Vice President C P Radhakrishnan today planted a sapling under the 'Ek Ped Maa Ke Naam' campaign at Uprashtrapati Bhavan on the occasion of World Environment Day.

**<><>NITIKA/PRIYA/1340 HRS**

**PARAS EP-I 05.06.2026**

**GOYAL - AUTOMOBILE SECTOR**

India's passenger vehicle market recorded sales of nearly 4.4 lakh units in May, registering a 23 per cent year-on-year growth. Highlighting the strong performance of the automobile sector, Commerce and Industry Minister Piyush Goyal, in a social media post, said, the remarkable growth reflects robust consumer demand despite global uncertainties. He said, the strong demand for Made-in-India vehicles underscores growing consumer confidence and a thriving manufacturing ecosystem. Mr Goyal added that the journey towards Viksit Bharat is being driven by innovation, enterprise and the aspirations of 140 crore Indians.

**<><>SUPARNA/ROHAN/1504 HRS**

**TAPAN DP-I 05-06-2026**

**REV.MURUGAN-PLANTATION**

Union Minister of State for Information and Broadcasting, Dr L. Murugan and Prasar Bharati Chief Executive Officer Gaurav Dwivedi today

planted **saplings** under the Ek Ped Maa Ke Naam campaign at the premises of Akashvani in New Delhi. Talking to Akashvani News, Dr Murugun appealed to the citizens to take a pledge to protect the environment. He emphasized the need to save water, planting trees and protecting and conserving them.

**[S/B- DR L MURUGAN IN GNR MAIL]**

**VISHNU/PH/PRIYA1355 HRS**

**REV. RBI-MONETARY POLICY:**
The Reserve Bank of India has kept key interest rates unchanged for the second consecutive monetary policy review in the current financial year. Announcing the bi-monthly monetary policy today, RBI Governor Sanjay Malhotra said the Monetary Policy Committee has unanimously decided to retain the repo rate at 5.25 per cent while maintaining a neutral policy stance. Accordingly, the Standing Deposit Facility rate remains at 5 per cent, while the Marginal Standing Facility rate and the Bank Rate continue at 5.5 per cent. The RBI has revised its GDP growth projection for the current financial year downward to 6.6 per cent from the earlier estimate of 6.9 per cent. The Governor cited prolonged global supply chain disruptions, volatility in international financial markets and weather-related shocks as key downside risks to growth. The central bank has also raised its inflation forecast to 5.1 per cent from 4.6 per cent. While inflation is expected to remain within the target range, rising fuel prices and higher input costs could exert upward pressure on prices in the coming months. On Exchange rates of Rupee, the RBI Governor reiterated that, We do not target any specific level or band; instead, we allow the exchange rate to be determined by market forces. To attract foreign capital, the RBI announced that government securities will be issued with 15, 30 and 40-year tenors and several restrictions on foreign portfolio investment in government securities will be removed. The RBI has also enhanced investment opportunities for Non-Resident Indians, Overseas Citizens of India and other eligible overseas investors in equity markets.

**PREZ - PADMA AWARD:** President Droupadi Murmu will confer the

Padma awards to 65 eminent personalities for the year 2026 at the second civil investiture ceremony on 23rd of this month. Earlier last month, the President had presented Padma Awards to 66 eminent personalities at the 1st Civil Investiture Ceremony at Rashtrapati Bhavan. This year, the President has approved conferment of 131 Padma awards including five Padma Vibhushan, 13 Padma Bhushan and 113 Padma Shri awards.
The awards are announced on the occasion of the Republic Day every year. The prestigious civilian honours are given in various fields - art, social work, public affairs, science and engineering, trade and industry, medicine, literature and education, sports and civil service. Padma Vibhushan is awarded for exceptional and distinguished service, while Padma Bhushan for distinguished service of high order and Padma Shri for distinguished service in any field.

**PARAS EP-1 05/06/2025**

**MONSOON**

The India Meteorological Department IMD has said that the southwest monsoon has further advanced into some more parts of the east-central and west-central Arabian Sea, parts of Goa, and additional areas of Karnataka. Similar conditions are also prevailing over Tamil Nadu and the southwest Bay of Bengal today. The IMD has forecast that conditions remain favourable for the further advance of the southwest monsoon into more parts of the central Arabian Sea, Karnataka, Maharashtra, and Andhra Pradesh, as well as the remaining parts of Goa, Tamil Nadu, and the southwest Bay of Bengal. The weather agency has also indicated that similar conditions are likely to prevail over additional areas of the west-central, east-central and northeast Bay of Bengal, along with some parts of the Northeastern states, during the next two to three days.

**<><>NITIKA/ANUPAM/1658**

**PM - YOGASANA CHAMPIONSHIP**

Prime Minister Narendra Modi has called upon athletes participating in 'World Yogasana Championship' to become global ambassadors of the Ayush Ministry's 'Yoga 365' campaign when they return to their home

countries. Speaking at the opening ceremony of the championship in Ahmedabad, Mr Modi said Ministry of AYUSH has launched ‘Yoga 365’ campaign to encourage year-round engagement with yoga and promote healthier lifestyles across communities. Prime Minister urged athletes from across the world to help spread awareness about yoga beyond the championship. The appeal came as Ahmedabad hosted the first World Yogasana Championship, which has attracted more than 400 competitors from over 60 countries. The event is being held from June 4 to 8 and is regarded as a landmark effort to develop Yogasana as a structured international sport. Mr Modi said yoga’s appeal extended beyond physical fitness and offered a practical approach to preventive health. Prime Minister said the championship represented more than a sporting competition and offered an opportunity to spread the broader message of yoga worldwide. The Ayush Ministry has been at the forefront of government initiatives aimed at expanding yoga participation in India and internationally. The World Yogasana Championship has also received support from the Ministry alongside sports authorities and organising bodies involved in promoting Yogasana globally.